# Visit of External Affairs Minister to Kyrgyz Republic, Kazakhstan and Armenia (October 10-13, 2021)

October 09, 2021

# విదేశీ వ్యవహారాల మంత్రి కిర్గిజ్ రిపబ్లిక్, కజకిస్థాన్ మరియు ఆర్మేనియా పర్యటన (అక్టోబర్ 10-13, 2021)

అక్టోబర్ 09, 2021

విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్, 2021 అక్టోబర్ 10-13 తేదీల్లో కిర్గిజ్ రిపబ్లిక్, కజకిస్థాన్ మరియు ఆర్మేనియాల్లో అధికారిక పర్యటన జరపనున్నారు.

కిర్గిజ్ రిపబ్లిక్‌లో ఈఏఎం అక్టోబర్ 10-11 తేదీల్లో పర్యటించనున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిగా ఆయన ఈ దేశానికి పర్యటిస్తుండటం ఇదే మొదటిసారి. కిర్గిస్థాన్ విదేశీ వ్యవహారాల మంత్రితో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరపడంతో పాటు కిర్గిజ్ రిపబ్లిక్ అధ్యక్షుడిని కూడా కలుసుకుంటారు. ఈ పర్యటన సందర్భంగా కొన్ని ఒప్పందాలు / ఎంఓయూలు కూడా కుదిరే అవకాశం ఉంది.

అక్టోబర్ 11-12 తేదీల్లో ఈఏఎం కజకిస్థాన్‌లోని నూర్-సుల్తాన్‌లో జరగనున్న "ఆసియాలో సమాలోచనలు మరియు విశ్వాసాన్ని పెంపొందించే చర్యల సదస్సు(సీఐసీఏ)"కు సంబంధించిన 6వ మంత్రుల సమావేశానికి హాజరుకానున్నారు. సీఐసీఏ ఫోరమ్‌కు ప్రస్తుత అధ్యక్ష దేశంగా అలాగే ఇనీషియేటర్‌గా కజికిస్థాన్ వ్యవహరిస్తోంది. కజకిస్థాన్ డిప్యూటీ ప్రధాన మంత్రి మరియు విదేశాంగ మంత్రితో కూడా ఈఏఎం ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు అలాగే కజక్ నాయకత్వాన్ని కూడా కలుసుకోనున్నారు.

అక్టోబర్ 12-13 తేదీల్లో ఈఏఎం ఆర్మేనియాలో పర్యటించనున్నారు. ఇది స్వంతంత్ర ఆర్మేనియాలో ఒక భారతీయ విదేశీ వ్యవహారాల మంత్రి చేపడుతున్న మొట్టమొదటి పర్యటన కానుంది. ఆర్మేనియా సహచర విదేశాంగ మంత్రితో సమావేశం కావడంతో పాటు ప్రధాన మంత్రి అలాగే ఆర్మేనియా నేషనల్ అసెంబ్లీ ప్రెసిడెంట్‌ను కూడా ఆయన కలుసుకుంటారు.

ఈ మూడు దేశాలతో మన ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు ఈ ప్రాంతంలోని పరిణామాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ పర్యటన ఒక అవకాశాన్ని అందించనుంది. మన 'విస్తరించబడిన పొరుగు దేశాలు' జాబితాలోని దేశాలతో మనం మరింతగా సంప్రదింపులు జరపడడంలో ఇది కొనసాగింపుగా నిలుస్తుంది.

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 09, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.